తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
పేజీలు : 08
బుధవారం
28 ఆగస్ట్ 2024



## శివాజీ చౌక్ నుండి మల్‌రెడ్డి పల్లి రోడ్డును బాగు చేయించండి

**మల్ రెడ్డిపల్లి చెరువు సమీపంలో బతుకమ్మ ఘాటు నిర్మించాలి**

**24వ వార్డు కౌన్సిలర్ సాహుశ్రీలత లక్ష్మీ కాంత్**



**తాండూరు, ఆగస్టు 27(జనంసాక్షి) :** పట్టణంలో ప్రధాన చౌక్ శివాజీ చౌక్ నుండి మల్ రెడ్డి పల్లి వరకు రోడ్డుకు మరమ్మతులు చేయాలని 24వ వార్డు కౌన్సిలర్ సాహుశ్రీలత కోరారు. మంగళవారం పట్టణ సమీపంలో ని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా 24వ వార్డు కౌన్సిలర్ సాహుశ్రీలత లక్ష్మీ కాంత్ మాట్లాడుతూ శివాజీ చౌక్ నుంచి మల్‌రెడ్డిపల్లి వెళ్లే రోడ్డు మార్గం లో వెళ్లాలంటే నే తీవ్ర ఇబ్బందిగా మారిదంన్నారు. రోడ్డు పనులు చేపట్టి సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తీ చేశారు. అదేవిధంగా మల్రెడ్డిపల్లి చెరువు దగ్గర బతుకమ్మ ఘాట్ నిర్మించాలని ఎమ్మెల్యే ను కోరారు. దీంతో ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని వేల్లడించారు. ఈ కార్యక్రమంలో వార్డు మహిళలు తదితరులు ఉన్నారు.

## ప్రజల ఆరోగ్య భద్రత కోసం సమర్థవంతమైన స్వచ్ఛత

- డిప్యూటీ మేయర్ శ్రీలతా శోభన్‌రెడ్డి
- లాలాపేటలోని ఇసుకబావి వద్ద పారిశుధ్య పనుల పరిశీలన
- రోడ్లపై ఆక్రమణలు తొలగించాలని ఆదేశాలు



**హైదరాబాద్ (జనంసాక్షి) :** గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు మోతె శోభన్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ సుభాష్‌తో కలిసి లాలాపేట్‌లోని ఇసుక బావి, లాలపేట్ పెద్ద నాలా ప్రాంతంలో పారిశుద్ధ పనులను పరిశీలించారు. స్థానిక ప్రజలలో సానిటేషన్ పనుల పురోగతి, పరిసరాల శుభ్రతపై అవగాహన కల్పించారు. ప్రజల ఆరోగ్య భద్రత కోసం ఈ ప్రాంతంలో సమర్థవంతమైన స్వచ్ఛత చర్యలను అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ నగరంలో రోడ్లపై ఆక్రమణల కారణంగా ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయని, రోడ్లపై జరుగుతున్న ఆక్రమణలను తొలగించేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. రోడ్లను ఆక్రమించి దుకాణాలు, ఇతర వాణిజ్య కార్యకలాపాలు నిర్వహించడం వలన సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆమె పేర్కొన్నారు. తార్నాక లాలాపేట్ ప్రొఫెసర్ జయశంకర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన ఒపెన్ జిమ్ తనిఖీ చేసిన ఆమె.. ఈ పరికరాలను సద్వినియోగం చేసుకోవాలని, శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవాలని సూచించారు. డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ.. నగర ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, ప్రజలు కూడా రోడ్లను ఆక్రమించకుండా, ప్రభుత్వ నియమాలను పాటించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత జిహెచ్ఎంసి అధికారులు డి ఈ వెంకటేష్, రాంకీ దశరథ్,ప్రసన్న, స్థానిక కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రవీణ్ లాల్, షేక్ మాక్బూల్, శుభన్, శ్రీనివాస్ ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## మల్లారెడ్డి, అనురాగ్, యూనివర్శిటీలపై హైడ్రా దృష్టి పెట్టాలి

**ఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్ డిమాండ్**




**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 27 (జనంసాక్షి) :** బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు డబ్బులు సంపాదించడం కోసం, ప్రభుత్వ చెరువు, కుంటలను, భూములను ఆక్రమించి విద్యాసంస్థలు నిర్మించి, లక్షల రూపాయలు దోపిడీ చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో వారిపై కఠిన చర్యలు తీసుకునే విధంగా పోరాటాలు కొనసాగిస్తామని ఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్ హెచ్చరించారు. మంగళవారం ఎస్ఎఫ్ఐ నాయకులు నిర్వహించిన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మేడ్చల్ జిల్లాలో ప్రభుత్వ భూమిలు, చెరువు, కుంటలని ఆక్రమించి యూనివర్సిటీలు, విద్యాసంస్థల భవనాలు నిర్మించిన మల్లారెడ్డి, అనురాగ్, యూనివర్సిటీల పై కఠిన చర్యలు తీసుకోవాలని, ఎమ్మెల్యేలపై హైడ్రా దృష్టి పెట్టాలని ఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఈ మధ్యకాలంలో హైడ్రా ప్రభుత్వ భూముల్లో చెరువు,కుంటలలో ఆక్రమించి పెద్ద పెద్ద భవనాలు నిర్మించిన, వారి గుండెల్లో బుగులు పుట్టిస్తుందని, చెరువులు, కుంటలు ఆక్రమించి, బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపట్టి విద్యార్థి జీవితాలతో చెలగాటమాడుతున్న విద్యాసంస్థలపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. నిబంధనలకు విరుద్ధంగా బఫర్ జోన్, ఎఫ్.టీ ఎల్‌లో భవనాలు నిర్మాణాలు చేసి, విద్యాసంస్థలను నిర్వహిస్తూ, ప్రభుత్వ స్థలాలలను కబ్జాచేసి ప్రైవేట్లు యూనివర్సిటీల పేరుతో లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న విద్యాసంస్థల యాజమాన్యం పై క్రిమినల్ కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని అన్నారు. మేడ్చల్ జిల్లాలో భూములు, చెరువులు, కుంటలు అక్రమించిన వారిపై దృష్టి పెట్టాలని హైడ్రా కమిషనర్ కి కోరారు. ఎమ్మెల్యేలు నిర్మించిన విద్యాసంస్థల భవనాలు చెరువు,కుంటలల ఆక్రమించి భవనాలు నిర్మించాలని అనేకసార్లు ఆరోపణలు చేసిన, గత బిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన హైడ్రా ప్రభుత్వ భూములను, చెరువు కుంటలను కాపాడుకునే విధంగా చర్యలు చేపట్టడం, మంచి పరిణామం అన్నారు. జిల్లాలో అక్రమించిన ప్రభుత్వ భూములు, చెరువులు,కుంటలను కాపాడాలని హైడ్రా కమిషనర్ కి కోరారు. ఈ సమావేశం లో కాప్రా మండల అధ్యక్షుడు శ్యామ్ రావు, ఎస్ఎఫ్ఐ మండల నాయకులు అనిల్, మనీష్, తరుణ్ రాజ్, శ్రీనివాస్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## సిద్ది వినాయక లాడ్జిలో వ్యభిచారం

**నలుగురు వ్యక్తులు అరెస్ట్**

**పట్టణ సిఐ జి.సంతోష్ కుమార్**

**తాండూరు, ఆగస్టు 27 (జనంసాక్షి) :** పట్టణంలోని సిద్ధి వినాయక లాడ్జిలో వ్యభిచారం నిర్వహిస్తున్న సమాచారం మేరకు దాడులు నిర్వహించినట్లు పట్టణ సిఐ జీ.సంతోష్ కుమార్ తెలిపారు. మంగళవారం పట్టణంలోని సిద్ధి వినాయక లాడ్జ్‌లో తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగానే సిద్ధి వినాయక లాడ్జిలో వ్యభిచారం నిర్వహిస్తున్న లాడ్జి యజమాని ఇందుర్ నరేందర్ నివాసం సాయిపూర్, లాడ్జ మేనేజర్ పుట్టి రవి (రూంబాయ్) నివాసం: కోస్గి, వ్యభిచారం చేస్తున్న 4 గురు విటులను కావాలి యాదయ్య నివాసం నాగిరెడ్డిపల్లి, బంటు శ్రీకాంత్ నివాసం మద్వాపూర్, గుడిపల్లి గోవింద్ నివాసం మద్వాపూర్, పిచ్చకుంట్ల ఎల్లప్ప నివాసం పర్వతపుర్ తాండూర్ మరియు 5 గురు మహిళలను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు పట్టణ సిఐ సంతోష్ కుమార్ వెల్లడించారు. లాడ్జీల్లో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# ఆపదలో ఉన్నప్పుడు ఆదుకునేదే మానవత్వం

## ఎంపీ ఈటెల రాజేందర్.. నాగారం సెరినిటిలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**కీసర, ఆగష్టు 26 (జనంసాక్షి) :**

నాగారంలో సెరినిటి స్కూల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణుడు, రుక్మిణి, సత్యభామ, గోపికల వేషాధనలతో విద్యార్థులు ప్రదర్శన నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి చేశారు. శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలలో సెరినిటీ పాఠశాల కరస్పాం డెంట్ ప్రిన్సిపాల్ నోముల వసంత జంగారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. నేను వచ్చేటప్పుడు హరే రామ.. హరే కృష్ణ నినాదాలు వినిపిస్తున్నాయి. ఈ ప్రపంచంలో మానవాళికి రెండు అతి గొప్ప గ్రంథాలను అందించిన దేశం భారతదేశం అది రామాయణం, మహాభారత ఇతిహాసం. రామాయణ



ఇతిహాసంలో కుటుంబం, మానవ సంబంధాలు గురించి లిఖించబడింది. మహాభారతంలో శ్రీకృష్ణుడు అర్జునుడికి గీతోపదేశం చేస్తాడు. అర్జున నీవు నిమిత్తమాత్రుడివి మాత్రమే, నీవు నిర్వహించేటువంటి కర్తవ్యాన్ని నిర్వహించే మనిషి మాత్రమే అని చెప్పి గీత ఉపదేశం చేస్తారు. సృష్టిలో మనిషి చాలా చిన్నవాడు, అతి తక్కువ కాలంలో మెరుపులాగా మెరిసిపోయేవాడు, ఈ చిన్ని మనిషికి ఎన్నెన్నో కోరికలు, స్వార్ధబుద్ధులు ఉంటాయి... ఇవాళ నువ్వు అనుభవిస్తున్న సుఖ సంతోషాలు, పదవులు, సంపద ఏవి శాశ్వతం కాదు, ఇవన్నీ తాత్కాలికం మాత్రమే అనే చెప్పే గీతా సారాంశం ఇవాల్టికి మనతో ఉంటది. ప్రపంచాన్ని జయించాలని చెప్పి కలకన్నా అలెగ్జాండర్ కి శ్రీకృష్ణుడి గీతా సారాంశం తెలియకపోవచ్చు, ఈ రామాయణ, మహాభారతాల ఇతిహాస గొప్పతనాలు తెలియక పోవచ్చు, ప్రపంచాన్ని జయించాలని చెప్పి జైత్రయాత్ర చేసినటువంటి ఆయన చివరికి చనిపోతారు, చనిపోయే ముందు అలెగ్జాండర్ చెప్పిన మాట ఏంటంటే... ఓ ప్రపంచ ప్రజలారా నేను ప్రపంచాన్ని జయించాలని ఎన్నో యుద్ధాలు చేశాను, ఎంతోమంది ప్రజలు చనిపోయారు, ఇంత జరిగిన తర్వాత కూడా నేను ఉత్తి చేతులతోనే మళ్లీ పోతున్న, నన్ను పూడ్చి పెట్టేటప్పుడు నా చేయిని పైకి పెట్టీ పూడ్చుమని చెప్పిన వాడు అలెగ్జాండర్. ఆయన ఇచ్చిన సందేశం కృష్ణ భగవానుడు ఇచ్చినదేనని మర్చిపోవద్దు. మనిషిని మనిషి ప్రేమించడం, గౌరవించడం, సాటి మనిషి ఆపదలో ఉన్నప్పుడు ఆదుకునే మానవత్వం చాటే మనిషిగా ఉండాలని కోరుకుంటున్నాను అన్నారు. కార్యక్రమంలో నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి, బీజేపీ పట్టణ ప్రెసిడెంట్ వేణు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి , కౌన్సిలర్ లక్ష్మి వేణుగోపాల్, బాలాగోకులం ప్రెసిడెంట్ రఘూనందన్ మీనన్, ఆర్గనైసింగ్ సెక్రటరీ సజీవ, సుదర్శన్ రెడ్డి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## మంచిరేవుల్లో కృష్ణాష్టమి ఉట్టి వేడుక



**రాజేంద్రనగర్, ఆగస్టు27 (జనంసాక్షి) :** నార్సింగ్ మున్సిపాలిటీ పరిధిలోని మంచిరేవుల గ్రామంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు కన్నుల పండుగగా జరిగాయి. మంగళవారం హనుమాన్ దేవాలయం వద్ద నుండి భక్తజనంతో వేణుగోపాల స్వామి దేవాలయం వద్ద ఉట్టికొట్టే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చైర్పర్సన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ దంపతులు హాజరై ప్రారంభించారు. ఉట్టికొట్టే కార్యక్రమం లో గ్రామ యువకులు ప్రజలు పాల్గొని ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ప్రవీణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## చెరువులు, కుంటల విషయంలో సీఎం సరైన నిర్ణయం

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బి బుచ్చిరెడ్డి



**మోమిన్ పేట ఆగష్టు 27( జనం సాక్షి) :** అధికారంలో ఉన్న తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో పనిచేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెరువులు కుంటలు కబ్జాపై హైడ్రా ఉపయోగించడం సరి అయిన పద్ధతి అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బి బుచ్చిరెడ్డి పేర్కొన్నారు మంగళవారం ఆయన మోమిన్ పేట మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బి ఆర్ఎస్ ప్రభుత్వం అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ కేటీఆర్ అండదండలతోనే నగర శివార్లలో బడాబాబులు చెరువులో కుంటలు కబ్జా చేసుకొని ఫామ్ హౌస్ లు రెస్టారెంట్ల పబ్బులు ఏర్పాటు చేసుకొని ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టి అమాయక ప్రజల సొమ్ము దండుకుంటున్నారని ఆయన ఆరోపించారు హైడ్రా ప్రయోగం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై లేనిపోని ఆరోపణలు చేయడం సరైన పద్ధతి కాదని ఆయన హిచోపలికాలు నగర శివార్లలోనే కాకుండా జిల్లా కేంద్రాల్లో నియోజకవర్గ కేంద్రాల్లో మండల కేంద్రాల్లో ఉన్నటువంటి చెరువులను కూడా రక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు దీంతో మత్స్య కార్మికులకు జీవనోపాధి పెరిగి ఉపాధి లభిస్తుందని చెరువులో కుంటలు నిండితే సస్య సామలంగా పంటలు పండించుకోవచ్చు అని రైతులు ఎదురుచూస్తున్నారు ఇప్పటికైనా హైడ్రా ప్రయోగాన్ని గ్రామ గ్రామాల్లో విస్తరించాలని ప్రజలందరికీ న్యాయం జరుగుతుందని ఆయన తెలిపారు



## ఓటరు లిస్టు మార్జిన్లో అధికారులు

**మొయినాబాద్ (జనంసాక్షి) :** మండల పరిధిలోని ఆయా గ్రామ పంచాయతీల్లో ఓటర్ లిస్టు మార్జిన్(ఇంటి నెంబర్ ఆధారంగా అందరి ఓట్లను వరుసలో చేయడం) కార్యక్రమాన్ని జోరుగా నిర్వహిస్తున్నారు. మంగళవారం మండల పరిధిలోని హిమాయత్నగర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి సంధ్యారాణి ఆధ్వర్యంలో ఆంగన్వాడీ టీచర్లు లక్ష్మి, పంచాయతీ కారోబార్ యాదయ్య, శ్రీనుగౌడ్ తదితరులు ఓటరు లిస్టు సవరణలో నిమగ్నమైయ్యారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ ప్రభుత్వ అధికారుల సూచనల మేరకు ఓటరు లిస్టు మార్జిన్ను నిర్వహిస్తున్నామని తెలిపారు. వార్డుల వారిగా ఓటరు లిస్టులో పేర్లను ఇంటి నెంబర్ను బట్టి ఇంట్లో ఎంత మంది ఓటర్లు ఉన్నారు వారిని సీరియల్గా చేయడం జరుగుతుందని తెలిపారు.

## అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య



**శామీర్పేట (జనంసాక్షి ) :** అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన జీనం వ్యాలీ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం చోటుచేసు కుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శామీర్ పేట మండలం, తుర్కపల్లి గ్రామం కు చెందిన రాకేష్ సెర్వి(35) వృత్తి సూపర్ మార్కెట్ బిజినెస్ చేస్తూ జీవిస్తున్నాడు. ఇతడు రాజస్థాన్ రాష్ట్రం నుంచి తుర్కపల్లి కి 14 సంవత్సరాల క్రితం వలస వచ్చి కిరణం షాప్ వ్యాపారం చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. గత ఏప్రిల్ నెలలో తన సూపర్ మార్కెట్ లో ఫైర్ ఆక్సిడెంట్ కావడం వల్ల నష్టపోయడని తెలిపారు. ఈ విధంగా చేసిన అప్పులు తీర్చలేక మస్థాపంతో తుర్కపల్లి లోని తన నివాసం ఉంటున్నఇంట్లోని సీలింగ్ ఫ్యాన్ కు ఊరి వేసుకొని ఆత్మ హత్య చేసుకున్నాడు. ఈ మేరకు జీనోమ్ వ్యాలి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## కవితకు బెయిల్ మంజూరుతో సంబరాలు



**శంషాబాద్, ఆగష్టు 27 (జనంసాక్షి)**

బిఆర్ఎస్ పార్టీ జనజాగృతి రాష్ట్ర నాయకురాలు మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కు సుప్రీంకోర్టులో బెయిల్ మంజూరు కావడంతో శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని నేషనల్ హైవే పై బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దిద్యాల శ్రీనివాస్, డిసిసిబి డైరెక్టర్ సతీష్, ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు మిఠాయిలు తినిపిస్తు టపాకులు కాల్చారు. అనంతరం వాణిజ్య వ్యాపారులతో కలిసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మోహన్ రావు, అశోక్ ,వెంకట్ రెడ్డి, రాజేందర్, బిఆర్ఎస్ నాయకులు తదితరులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఏరోన్ కాంపోజిట్ లిమిటెడ్ ఐపీఓ ప్రారంభం

**ఖైరతాబాద్, ఆగస్ట్ 27(జనంసాక్షి) :** ఫైబర్ గ్లాస్ రీఇన్‌ఫోర్స్డ్ పాలిమర్ ఉత్పత్తుల తయారీ, సర ఫరాకు పేరొందిన ప్రముఖ సంస్థ ఏరోన్ కాంపోజిట్ లిమిటెడ్ తన ఎస్ఎంఈ పబ్లిక్ ఇష్యూ ద్వారా రూ.56.10 కోట్ల వరకు సమీకరించాలని యోచి స్తోందని ఆ సంస్థ ప్రతినిధులు మంగళ వారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకట నలో పేర్కొ న్నారు. వారు మాట్లాడుతూ నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ జికి చెందిన ఎన్ఎస్ఈ ఎమర్జ్ ప్లాట్‌ఫాంలో ఇష్యూను ప్రారంభిం చడానికి కంపెనీ ఆమోదం పొందిందన్నారు. పబ్లిక్ ఇష్యూ ఈ నెల 28న ప్రారంభమై 30 న ముగుస్తుందన్నారు. హేమ్ సెక్యూరిటీస్ లిమిటెడ్ ఈ ఇష్యూకు లీడ్ మేనేజర్ గా వ్యవహరిస్తున్నారని తెలిపారు.

## కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని ఎమ్మెల్యేకు వినతి



**అల్వాల్, ఆగష్టు 27 ( జనంసాక్షి):**కాలనీలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించాలని వెంకటా పురం డివిజన్ లోని సాయి దత్త కాలనీ వాసులు మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కి మంగళవారం వినతి పత్రం అందజేశారు. కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని కోరారు. కాలనీలో రోడ్లు సరిగ్గా లేక కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో ఎక్కడ బడితే అక్కడ మురికి నీరు నిలిచి దోమలు పెరిగి పోయి ప్రజలు రోగాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బాక్స్ డ్రైనేజీలు నిర్మించాలని కోరారు. ఎమ్మెల్యేకు వినతి పత్రం ఇచ్చిన వారిలో వెంకటాపురం డివిజన్ కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్, కాలనీ వాసులు షేక్ ఖైరున్, సుధాకర్, శ్రీనివాస్, మోహన్ రావు, ఇబ్రహీం, సద్దాం, కవితా రెడ్డి, కల్పన తదితరులు ఉన్నారు.

## ఉపాధ్యాయులు లేక మూత పడిన బడి



**కొడంగల్ ఆగస్టు27(జనంసాక్షి):** కొడంగల్ మండలం అప్పాయి పల్లి గ్రామ అనుబంధ తాండా ఆశమ్మ కుంట తండా పాఠశాలలో రెగ్యులర్ ఉపాధ్యాయుడు లేకపోవడంతో తాత్కా లికంగా ఉపాధ్యాయుడిని ఏర్పాటు చేసిన ఉపాధ్యాయుడు సెలవుపై వెళ్లడంతో తండాలో గత 15రోజులు నుండి పాఠశాల మూత పడిందినీ తాండావాసులు మండిపడ్డారు .ఇప్ప టికైనా రెగ్యులర్ఉపాధ్యాయునీ నియమించి పిల్లల భవిష్యత్తును కాపాడవలసిన బాధ్యత అందరి పైన ఉంది కావున రెగ్యులర్ ఉపాధ్యాయుని నియమించాలని సంబంధిత విద్యాశాఖ అధికారులను తాండవాసులు కోరారు.

## వినాయక నవరాత్రి ఏర్పాట్లు పూర్తి చేయాలి




రాజేంద్రనగర్,ఆగస్టు27(జనంసాక్షి)సెప్టెంబ ర్ 7న వినాయక నవరాత్రులు ప్రారంభం కావడంతో అధికారులందరూ తమ తమ విధులను సక్రమంగా నిర్వహించాలని రాజేంద్రనగర్ ఉప కమీషనర్ రవికుమార్ పేర్కొన్నారు. మంగళవారం జిహెచ్ఎంసి సర్కిల్ కార్యాలయంలో ఎడిసిపి విజయ్ కుమార్,ఎసిపి శ్రీనివాస్, హెచ్ఎండబ్ల్యూఎస్ జి.ఎం రేణుక లు వివిధ శాఖల అధికా రులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ వినాయక చవితి నుండి, మూడ వరోజు నిమజ్జనం మొదలుకొని,9,10 వ రోజుల్లో వినాయక చెరువుల వద్ద విగ్రహాల నిమజ్జనాలు సజావుగా సాగేలా అని ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో అత్తాపూర్ కార్పొరేటర్ సంగీత గౌరీ శంకర్, డిఈఈ నరేందర్ గౌడ్, వివిధ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దేవరయంజాల్‌లో శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**శామీర్‌పేట్,ఆగస్ట్ 27 (జనంసాక్షి ):**శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా తూంకుంట మున్సిపల్ పరిధిలోని దేవరయాంజాల్ లో శ్రీ సీతారామ స్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది.ప్రత్యేక పూజలు,పల్లకి సేవ,ఉట్టు కార్యక్రమాలు నిర్వహించారు.ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ఉన్నత పాఠశాల,సెంట్ మేరీస్ హై స్కూల్,దక్ష స్కూల్ విద్యార్థుల చేత సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శ్రీ సీతారామ స్వామి ఆలయం మాజీ చైర్మన్ దాసరి గోపాల్ రెడ్డి బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్య క్రమంలో శ్రీ సీతారామ స్వామి ఆలయం పూజారి రామాచా ర్యులు,క్లార్క్ వసంత్,డాక్టర్ సింగం రామారావు,మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి,మున్సిపల్ బీజేపీ అధ్యక్షులు పట్నం నర్సింహ రెడ్డి,శ్రీ సీతారామ స్వామి ఆలయం మాజీ ధర్మకర్తలు పట్నం



నర్సింహా రెడ్డి,ఏల్లేంకి భారతి,మున్సిపల్ కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు పిన్నింటి ధర్మారెడ్డి,పాఠశాలల ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లిలో పెండింగులో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలి

- వాలిదాసు జగదీశ్వర్ గౌడ్



**శేరిలింగంపల్లి, ఆగస్టు 27 (జనంసాక్షి) :** శేరిలింగంపల్లి నియోజక వర్గం పరిధిలో పెండింగ్లో ఉన్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలని తద్వారా నియోజకవర్గ అభివృద్ధికి బాటలు పర చాలని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వాలిదాసు జగదీశ్వర్ గౌడ్ కోరారు. ఈ మేరకు నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జలమండలి జనరల్ మేనేజర్ బ్రిజేష్ ను మంగళవారం కలిసి ఆయన వినతిపత్రాన్ని అందించారు. అన ంతరం శేరిలింగంపల్లిలో ఆయన మాట్లాడుతూ ప్రధానంగా హాఫీజ్పేట్ ఫ్లైఓవర్ నుంచి చందనగర్ వరకు మంజీర రోడ్డులో చేపట్టిన పైప్ లైన్ పనులను త్వరగా పూర్తి చేసి రోడ్డు నిర్మాణం పనులు చేపట్టేందుకు కృషి చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో మున్సిపల్ శాఖమంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దిశనిర్దేశంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా నిలిచి ముందుకు సాగుతున్నామని జగదీశ్వర్ గౌడ్ తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి పనులు పూర్తిస్థాయిలో కొనసాగించేందుకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని, మంజీరా పైప్ లైన్ పనులతో ప్రజలకు తాగునీటికి శాశ్వత పరిష్కారం చూపేవిధంగా యుద్ధ ప్రాతిపదికన పనులు చెప్పటడంద్వారా అధికారులు త్వరలో రోడ్డు నిర్మాణం పనులు పూర్తి చేసేలా కృషి చేస్తామని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు. జల మండలి జిఎంని కలిసి మియపూర్, హాఫీజ్పేట్, మాదాపూర్, గచ్చిబౌలి, కొండాపూర్, లింగంపల్లి పరిధిలో నూతన పనులకు ఎస్టిమేషన్లు సిద్ధం చేసేలా అధికారులను ఆదేశించాలని కోరారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో పెండింగులో ఉన్న మంజీర పైప్ లైన్ పనులను మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజ పనులను త్వరగా పూర్తి చేయాలని, మియపూర్ డివిజన్ పరిధిలోని నూతన అండర్ గ్రౌండ్ డ్రైనేజ పనులు, గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నూతన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు, మాదాపూర్ డివిజన్ పరిధిలోని మాతృశ్రీ నగర్, అపర్ణ కౌంటీ డ్రైనేజీ పైప్ లైన్ పనులు, చందనగర్ డివిజన్ పరిధిలో నూతనంగా చేపట్టాల్సిన డ్రైనేజీ పైప్ లైన్ పనులపై కార్యాచరణను కోరుతూ జిఎం బ్రిజేష్ ని కలిసి వినతిపత్రాన్ని అందజేయడం జరిగిందని తెలిపారు.

## శేరిలింగంపల్లి సర్కిల్ వైద్యాధికారిగా శ్రీకాంత్ రెడ్డి



శేరిలింగంపల్లి, ఆగస్టు 27 (జనంసాక్షి) : శేరిలింగంపల్లి సర్కిల్ నూతన వైద్యాధికారిగా శ్రీకాంత్ రెడ్డి పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ క్రమంలో నియోజకవర్గం పరిధి వివేకానంద నగర్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని మర్యాదపూర్వకంగా కలసి తన నియామకం గురించి వివరించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినదించిన ఎమ్మెల్యే పారిశుధ్య పనుల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధచూపాలని, ఎస్ఆర్పిలు, ఎస్ఎఫ్ఏ లు, పారిశుధ్య కార్మికుల మధ్య సమన్వయం ఏర్పాటుచేసి పారిశుధ్య పనులు సక్రమంగా జరిగేలా చూడలని తెలిపారు. పారిశుధ్య పనుల నిర్వహణ పై అలసత్వం ప్రదర్శించకూడదని, కాలనీ లలో పెరుకుపోయిన చెత్తకుప్పలు తొలగించుటలో రాంకీ సిబ్బంది మరియు జిహెచ్ఎంసి అధికారుల సమన్వయలోపం తలెత్తకుండా చూడాలని, పారిశుధ్యం పనులు కుంటుపడకుండ చూడాలని, చెత్త కుప్పలు పేరుకపోకుండా పనులలో వేగం పెంచాలని వైద్యాధికారికి ఎమ్మెల్యే సూచించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందిలేకుండా చూడాలని, ప్రతి కాలనీని స్వచ్ఛ కాలనీగా తీర్చిదిద్దాలని వైద్యాధికారి శ్రీకాంత్ రెడ్డి కి సూచించారు. ప్రధాన రహదారులపై చెత్తకుప్పలు పెరుకపోవడంతో వర్షాల వలన డ్రైనేజిలో చెత్తనుండి నీటి ప్రవాహం సాఫీగా సాగకుండా వరదలకు కారణం అవుతుందని, మురుగునీటి వల్ల అంటురోగాలు ప్రభలే ప్రమాదం పొంచి ఉందని ఎమ్మెల్యే తెలియచేశారు. పారిశుధ్య పనుల నిర్వహణ ఇకనుండి సక్రమంగా జరిగేలా చూడాలని, పర్యవేక్షణ ఎల్లపుడు ఉండాలని ఎమ్మెల్యే అరికపూడి కోరారు.

## కవితకు బెయిల్ మంజూరుతో బిఆర్ ఎస్ శ్రేణులు సంబురాలు

**అల్వాల్,ఆగష్టు27(జనంసాక్షి):**ఎమ్మెల్సీ కవితకు సుప్రీం కోర్టు బెయిలు మంజూరు చేయడం పట్ల బిఆర్ ఎస్ శ్రేణుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఈ శుభ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు ఈ సేవ సెంటర్ తెలంగాణ తల్లి విగ్రహం వద్ద మంగళవారం సంబురాలు జరిపారు. పటాకులు పేల్చి, స్వీట్లు పంచుకుని సంబ రాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ నాయకులు మాట్లా డుతూ అక్రమ కేసులు పెట్టిన ఈడి కవితను వేధించడం శోచనీయమన్నారు. తమ పార్టీ అధినేత కేసీఆర్ చెప్పినట్లుగానే కవిత కడిగిన ముత్యంలా బయటకు వస్తున్నారని అన్నారు. ఈ కార్యక్ర మంలో కార్పొరేటర్లు శాంతి శ్రీనివాసరెడ్డి, సబితా అనిల్, కిషోర్, సీనియర్ నాయకులు అనిల్, కిషోర్ గౌడ్, విజయ శేఖర్, శోభన్ బాబు, యాదగిరి గౌడ్, సయ్యద్, మోసిన్, రహమత్ ఖాన్, ఆరిఫ్, పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి ఎల్ఓసీ అందించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



**తాండూరు, అగస్టు 27(జనంసాక్షి):** అనారోగ్యంతో హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తాండూరు పట్టణంలోని సాయిపూర్ కు చెందిన రాములుకు రెండు లక్షల యాభై వేల విలువ గల ఎల్ఓసీ మంజూరు చేయించి వారి కుటుంబ సభ్యులకు మంగళవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో చెక్కును ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు ఎల్ఓసి వరంలాగా పని చేస్తుందని తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతున్న ప్రతిఒక్కరు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాయి పూర్ నర్సింలు ,బాదితులు తదితరులు ఉన్నారు.

## సంస్కృతి సంప్రదాయాలను కొనసాగిద్దాం

• 20వ వార్డు కౌన్సిలర్ సంగీత ఠాకూర్



తాండూరు,అగస్టు27(జనంసాక్షి): మన సంస్కృతి సంప్రదాయాలను కొనసాగిద్దామని 20వ వార్డు కౌన్సిలర్ సంగీత ఠాకూర్ పేర్కొన్నారు. మంగళవారం గాంధీనగర్ 20వ వార్డ్ అంగన్వాడి కేంద్రంలో కృష్ణాష్టమి సందర్భంగా అంగన్వాడి విద్యార్థులు రాధాకృష్ణులు వేషధారణ వేసుకొని ఆట పాటలతో సంబరాలు జరుపుకున్నారు. ఇందులో భాగంగా ఉట్టి కొట్టడం కార్యక్రమం కూడా చిన్నారులతో చేయిస్తూ పిల్లలు బాగా ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ సంగీత ఠాకూర్ మాట్లాడుతూ మన సాంస్కృతి సాంప్రదాయాలను అందరూ కలిసి మెలిసి జరుపుకొనే పండుగలను అందరూ మర్చిపోకుండా జరుపుకోవాలన్నారు. పిల్లలలో ఉత్సాహం నింపుతూ శ్రీకృష్ణుని చరిత్రను గుర్తుచేశారు. చిన్ని కృష్ణుడుగా చిలిపి చేష్టలు చేస్తూ రాక్షస సంవారాన్ని చేస్తూ ధర్మాన్ని సత్యాన్ని నిజాయితీని న్యాయాన్ని కాపాడుతూ దుష్ట శిక్షణ,శిష్టరక్షణఅని బోధించారు. ద్వాపరయుగంలో జన్మించి దుష్ట సంవారణ చేసిన శ్రీకృష్ణ పరమాత్ముడు జన్మదిన వేడుకల సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీ కృష్ణ డోలారోహణ కార్యక్రమంలో కౌన్సిలర్ దంపతులు



**కొడంగల్ ఆగస్టు27(జనంసాక్షి):** కొడంగల్ పట్టణ కేంద్రంలో హనుమాన్ దేవాలయంలో శ్రీ కృష్ణ డోలా రోహణ పూజా కార్యక్రమంలో మున్సిపాలిటీ రెండవ వార్డు కౌన్సిలర్ మధుసూదన్ యాదవ్,కొడంగల్ మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ వాణిశ్రీ దంపతులు ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఈ సంధర్భంగా వారు మాట్లు ఆడుతూ కొడంగల్ నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని ఈ ఏడాది వర్షాలు భాగా కురిసి పాడిపంటలు సమృద్ధిగా పండాలని శ్రీకృష్ణ భవానునికి కోరుకున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పట్టణ వాసులు, చిన్నారులు పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## కవిత బెయిల్‌తో బీఆర్ఎస్ నాయకుల సంబురాలు



**రాజేంద్రనగర్,ఆగస్టు27(జనంసాక్షి):** ఎమ్మెల్సీ కవిత బెయిల్ మంజూరు కావడంతో బీఆర్ఎస్ శ్రేణులు సంబురాలు జరుపుకున్నారు. మంగళవారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో ఉప్పర్పల్లి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో అధ్యక్షుడు పో రెడ్డి ధర్మారెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బీఆర్ఎస్ నాయకులతో కలిసి మిఠాయిలు పంచి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ ఆధారాలు చూపకుండా అక్రమంగా దౌర్జన్యంగా 166 రోజులు జైల్లో పెట్టారని ఆయన ధ్వజమెత్తారు. కవిత బెయిల్ పై సుప్రీంకోర్టుకు బీఆర్ఎస్ పార్టీ ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. కొంత ఆలస్యమైనా న్యాయమే గెలిచిందని కవిత పైన రాజకీయ కుట్రపూరితంగా కేసుపెట్టారని ఆమె పై ఆరోపణలు చేసిన వారందరికి చెంప పెట్టని ఎద్దేవా చేశారు.

## మృతురాలి కుటుంబానికి అండగా..



**ఇబ్రహీంపట్నం,ఆగష్టు27(జనంసాక్షి):** యాచారం మండలం మంతన్ గౌరెల్లి గ్రామానికి చెందిన రుద్రపల్లి రాములమ్మ అనారోగ్యంతో సోమవారం మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న బిజెపి గిరిజన మోర్చా మండల అధ్యక్షుడు గణేష్ నాయక్ మంగళవారం కుటుంబ సభ్యులను పరామర్శించి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కస్నా నాయక్,బట్టు వెంకయ్య,సుమన్ నాయక్,యాదయ్య తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర సేవాలాల్ సేన కమిటీ ఉపాధ్యక్షురాలుగా సునీత నాయక్



**శామీర్‌పేట్, అగస్టు27(జనంసాక్షి):** సేవాలాల్ సేన కమిటీ ఉమ్మడి వరంగల్ ,జనగాం జిల్లా లో ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర సేవా లాల్ సేన కమిటీ ఉపాధ్యక్షురాలుగా మాలోత్ సునీత నాయక్ ను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో త్రిసభ్య కమిటీ సభ్యుల ఆదేశాల మేరకు వివిధ జిల్లాల నుండి రాష్ట్ర బాధ్యతలు తీసుకున్నారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షునిగా కేతావత్ సుధాకర్ నాయక్ ని జిల్లా అధ్యక్షునిగా, మాలోత్ సునీత నాయక్ ని రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షులుగా, నియమిస్తూ నియామక పత్రం అందజేశారు. గత 15 సంవత్సరాల నుండి వివిధ పార్టీలలో చురుకైన పాత్ర పోషిస్తూ బంజారా జాతి కోసం అహర్నిశలు పనిచేస్తూ జాతిని ఐక్యం చేస్తూ అటు ఉద్యమంలో ఇటు జాతి కోసం సేవలందించినటువంటి సునీత నాయక్, సుధాకర్ నాయక్ లను గుర్తించి రాష్ట్ర సేవాలాల్ సేన కమిటీ సభ్యులు మంగళవారం రోజు తెలంగాణ రాష్ట్ర సేవాలాల్ సేన కమిటీ ఉపాధ్యక్షురాలుగా సునీత నాయక్ కు బాధ్యతలను ఇస్తూ రాష్ట్ర కమిటీతో పాటు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కమిటీతో పాటు జిల్లాల్లో అన్ని మండల ,మున్సిపాలిటీ ,వివిధ గ్రామాలల బంజారా సేవాలాల్ సేన ,కమిటీలు ఏర్పాటు చేస్తూ జాతిని ఏకతాటిపై చైతన్యం చేస్తారని తన వంతు కృషి చేస్తున్న చేస్తానని సునీత నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సేవల సేన అధ్యక్షులు రాంబాబు నాయక్ , త్రిసభ్య కమిటీ సభ్యులు, చిన్న బాబు నాయక్, ప్రేమ్చంద్ నాయక్, సేవలాల్ సేన సంస్కృతిక జాతీయ అధ్యక్షులు బంజారా ఆది కవి డాక్టర్ ఎస్పీ నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సునీత నాయక్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు కె సుధాకర్ నాయక్, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు గోపాల్ నాయక్, పాండు నాయక్ ,వినోద్ నాయక్ తుకారాం ,నాయక్ రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలంతా ఆరోగ్యంగా జీవించాలి

• ఉచిత వైద్య శిబిరం విజయవంతం

• సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన





**తలకొండపల్లి ఆగష్టు27(జనంసాక్షి):** ప్రస్తుత వానాకాలం నేపథ్యంలో సీజనల్ వైరల్ వ్యాధుల ముప్పుపొంచి ఉన్నదని ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మాజీ జెడ్పిటిసి వెంకటేష్ అన్నారు. తలకొండపల్లి మండల పరిధిలోని చౌదర్ పల్లి గ్రామంలో మంగళవారం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో కామినేని హాస్పిటల్ హైదరాబాద్,డాక్టర్ ఉప్పల అఖిల్,అనిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ హెల్త్ క్యాంపునకు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ప్రస్తుతం సీజనల్ వైరల్ వ్యాధుల ముప్పు పొంచిన నేపథ్యంలో ఊరి ప్రజలు బాగుండాలనే మంచి ఆలోచనతో హెల్త్ క్యాంపు ఏర్పాటు చేసిన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మాజీ జెడ్పిటిసి వెంకటేష్‌ను గ్రామస్తులు అభినందించారు. ఉచిత వైద్య శిబిరంలో భాగంగా ప్రజలకు తగు వైద్యం అందించారు. ఏదైనా అనారోగ్య సమస్య ఉంటే వెంటనే వైద్యుడిని సంప్రదించాలని వైద్యులు ప్రజలకు తెలిపారు. వైరల్ సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. మహిళలు వృద్ధులు పెద్ద సంఖ్యలో హాజరు కాగా వారికి బిపి,షుగర్,మలేరియా,డెంగ్యూ,రోగులకు వైద్య పరీక్షలు చేసి తగు సూచనలు ఇవ్వడంతో పాటు మందులను సైతం ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో కామినేని హాస్పిటల్ వైద్య బృందం,గ్రామ మాజీ సర్పంచ్ చంద్రయ్య,ఉపసర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి,ఎంపిటిసి మాడ్గుల రామస్వామి,భగవాన్ రెడ్డి,రామచంద్రారెడ్డి,రాంరెడ్డి,మాజీ వార్డు మెంబర్ తూర్పు శ్రీను,బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు దుద్దు మల్లేష్,ఫీల్డ్ అసిస్టెంట్ కృష్ణ,ఏఎన్ఎం సువర్ణ,ఆశా వర్కర్ మాధవి,బాల్ జంగయ్య,సత్యనారాయణ,ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు బుచ్చిబాబు,అశోక్ గౌడ్,శ్రీశైలం,అఖిల్,కిరణ్,నరేష్,బండారి శ్రీను,పంచాయతీ సిబ్బంది,యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఆధికారులు ఏకపక్షంగా కేఎల్ఆర్ ను ప్రోత్సహిస్తే సహించేది లేదు

• బిజెపి నేత కోలన్ శంకర్ రెడ్డి



**మహేశ్వరంఆగష్టు27(జనంసాక్షి):** మహేశ్వరం నియోజక వర్గంలో రాజ్యాంగేతర శక్తీ గా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ నేత , కేఎల్ఆర్ అని బిజెపి నేత కోలన్ శంకర్ రెడ్డి ఆరోపించారు. మీర్పెట్ కార్పోరేషన్ జిల్లెల్ గూడ లో విలేకరులతో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు , మాజీ సింగల్ విండో ఛైర్మన్ కోలన్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ "మహే శ్వరం నియోజక వర్గంలో రాజ్యాంగేతర శక్తీ గా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ నేత , కేఎల్ఆర్ బిజెపి నేత కోలన్ శంకర్ రెడ్డి ఆరోపణ కే ఎల్ ఆర్ కిచ్చెన గారి లక్ష్మారెడ్డి నియోజవర్గంలో జరిగే ప్రభుత్వ కార్యక్రమాల్లో తలదురుస్తూ పనులకు ఆటంక పరుస్తూ పనులు , నిధులు తానే తెచ్చనని ఆధికారులు తన మాటే వినాలని హుచ్చరిస్తూ ఆది కారులను బ్లాక్ మేయిల్ చేస్తూ రియల్ ఎస్టేట్ దందాలు చేస్తూ రాజ్యాంగేతర శక్తి గా కొనసాగుతూ ఏ పండగలు అయినా బోనాలు, గణేష్ ఉత్సవాలతో పాటు ఏది జరగాలన్న తానే చెప్పాలని ప్రజలకు తప్పుడు సంకేతాలిస్తూ అధికారుల్లో అయోమయాన్ని సృష్టిస్తున్నారని దానిని తీవ్రము గా ఖండిస్తున్నామని బిజెపి నేత కొలన్ శంకర్ రెడ్డి అన్నారు , ఆధికారులు ఏకపక్షం గా కేఎల్ఆర్ ను ప్రోత్సహిస్తే సహించేది లేదని అన్నారు , ఆదికారుల తప్పుడు విధానాలపై పై అధికారులకు పిర్యాదు చేస్తామని హెచ్చరించారు అప్పటికి తీరు మారకుంటే కోర్టుకు వెళ్తామన్నారు. రాష్ట ప్రభుత్వం దమ్ముంటే హైడ్రా ద్వారా ఎంఐఎం అక్రమ సంస్థల నిర్మాణములను వెంటనే కూల్చాలని బీజేపీ నేత కోలన్ శంకర్ రెడ్డి డమాండ్ చేసారు, అక్రమాలపై ఉన్నత వ్యక్తుల ఆక్రమణ ల ను కూల్చాలి , పేదల ను ఇబ్బందులు పెడితే ప్రభుత్వం పై పేదలతో పోరాటాలు చేస్తామని అన్నారు, ఆరు గ్యారెంటీల అమలు ను ప్రభుత్వ ఆసమర్ధతను కప్పిపుచ్చుకోవడాన్ని హైడ్రా హడా హుడి అన్నారు. ఈ కార్యక్రమములో బిజెపి నేతలు కే సోమేశ్వర్ , గాజుల మధు , శ్యామ్ రాజ్ లు పాల్గొన్నారు

# ప్రజలపైన శ్రీ కృష్ణ భగవానుడి ఆశీస్సులు ఉండాలి

## ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి





**కాప్రా, ఆగస్టు 26 (జనంసాక్షి)** ప్రజలపైన శ్రీ కృష్ణ భగవానుడి ఆశీస్సులు ఉండాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కోరారు. ప్రజలంతా అత్యంత భక్తిశ్రద్ధలతో సంతోషకరంగా ఈ పండుగ జరుపుకోవాలని శ్రీ కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా జేమ్మిగడ్డ లోని బిజెఆర్ కాలనీ లో శ్రీ గోపి క్రిష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొని, శ్రీ కృష్ణ దేవాలయాన్ని సందర్శించి, ప్రత్యేక పూజా లో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ గోపికృష్ణ యాదవ సంఘం సభ్యులు మాట్లాడుతూ.. యాదవ కులదైవమైన కృష్ణభగవానుని జన్మదినం ఘనంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ప్రతీ సంవత్సరం కృష్ణాష్టమి వేడుకలు వైభవంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు కాసం మహిపాల్ రెడ్డి, బిజెపి పార్టీ డివిజన్ అధ్యక్షుడుకె రమేష్ యాదవ్, బిజెఆర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎస్ ఎ రహీమ్, శ్రీ గోపికృష్ణ యాదవ్ సంఘం సభ్యులు రమేష్ యాదవ్, ఏటిగడ్డ వెంకటయ్య యాదవ్, పరమేశ్వర్ యాదవ్, నర్సింహా యాదవ్ (ఆర్మీ), రాములు యాదవ్, పటేల్ గోపాల్ యాదవ్, విజయ్ యాదవ్, పటేల్ శివ యాదవ్, పటేల్ వెంకటయ్య యాదవ్, బి.వెంకటేష్ యాదవ్, పటేల్ కనకయ్య యాదవ్, అశోక్ యాదవ్, ఆంజనేయులు యాదవ్, కృష్ణ యాదవ్, నితిన్ యాదవ్, విక్రమ్ యాదవ్, మహిళలు, కాలనీ వాసులు గగన్ కుమార్, నర్సింహ చారి తదితరులు పాల్గొన్నారు.

# టిటిడి ఆధ్వర్యంలో గోపూజ కార్యక్రమం



**హైదారాబాద్, ఆగష్టు27, (జనం సాక్షి )** ఓం నమో వెంకటేశాయ తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ హైదరాబాద్ ఆధ్వర్యంలో గోకులాష్టమి సందర్భంగా ఏర్పాటు చేస్తున్న గోపూజ కార్యక్రమాల్లో భాగంగా శ్రీ విజయ గణపతి దేవాలయం అంబేద్కర్ నగర్ కాలనీ సరూర్నగర్ మండలం రంగారెడ్డి జిల్లా నందు గోపూజ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ పూజా కార్యక్రమంలో శ్రీకృష్ణ భగవానునికి పంచామృతాభిషేకం, పుష్పాభిషేకం ఇత్యాది అభిషేకములు పట్టు వస్త్రాలంకరణ గావించి అర్చన నిర్వహించి అనంతరం స్వామి వారి సన్నిధిలో భక్తుల చేత గోపూజ నిర్వహించడం జరిగింది. ఈ గోపూజ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ప్రోగ్రామ్ అసిస్టెంట్ గూడూరు హరినాథ్, జిల్లా ధర్మ ప్రచార మండలి సభ్యులు టి సురేంద్ర, ఆలయ ప్రధాన అర్చకులు గట్టు తెన్న రంగాచార్యులు, నరసింహాచార్యులు దేవాలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొనడం జరిగింది. రంగాచార్యులు వేద ఆశీర్వనంతో భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఘనంగా అన్నదానం



**శామీర్ పేట(జనం సాక్షి ) :** శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఘనంగా అన్నదానం నిర్వహించారు. మండల కేంద్రం శామీర్ పేట లోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద సిద్దిపేట జిల్లా వర్గల్ మండలానికి చెందిన తాళ్ల శ్రీనివాస్ గౌడ్, మంజులత దంపతులు, అల్వాల్ ప్రాంతానికి చెందిన ప్రేమ లత, తుంకుంటకు చెందిన నర్సింగ్ గౌడ్, రమేష్ ప్రసాద్ రాజు, శామీర్ పేట గౌడ సంఘంల ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టారు. వివిధ గ్రామాల భక్తులు, మాజీ ప్రజా ప్రతినిధులు, రాజీవ్ రహదారి పై వెళ్లే భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు.

# సిఎంఆర్ఎఫ్ పేదలకు వరం



**కేశంపేట్, ఆగష్టు 27 ( జనం సాక్షి ) :** అనారోగ్యంపాలై ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్సను పొందుతున్న పేద ప్రజలకు సీఎంఆర్ఎఫ్ వరం లాంటిదని మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, కొత్తపేట మాజీ సర్పంచ్ పట్లూరి జగదీశ్వర్ అన్నారు. మండల పరిధిలోని కొత్తపేట గ్రామానికి చెందిన చల్లకొండ సాయికి మంజూరైన 56 వేల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును లబ్ధిదారుని తండ్రి బాలరాజ్ కు అందజేశారు. ఈ సందర్భంగా లబ్దిదారుడు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపాడు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు అంజయ్య, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీధర్, నాయకులు గణేష్, శంకర్, జంగయ్య, గోపాల్, ఉస్మాన్, సుధాకర్ పాల్గొన్నారు.

# నజీర్ ను అభినందించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



**తాండూరు అగస్టు 27(జనంసాక్షి)** ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి రోజు అల్పాహారం అందజేయడం అభినందనీయమని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి నజీర్ ను అభినందించారు. ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన అల్పాహారం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ప్రారంబించారు. 6 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ప్రతి రోజు రోగులకు అల్పాహారం అందిస్తున్న నజీర్ ని అభినందించారు. అనంతరం నగరేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి భక్తులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు



**తాండూరు అగస్టు 27(జనంసాక్షి)** పట్టణంలోని అభ్యస్ ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రగతి విద్యాకేతన్ స్కూల్ లో శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా శ్రీకృష్ణునికి విశిష్ఠ సేవాలు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ ఓబిసి కన్వీనర్ మరియు బీవీజీ ఫౌండేషన్ చైర్పర్సన్ సునీత సంపత్. పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు కన్నయ్య జన్మదినం సందర్భంగా అలంకరణతో కూడుకున్న ఉయ్యాలలో కృష్ణుడి ప్రతిమను ఉంచి కనులపండువగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు ఆటపాటలతో అలరించడం జరిగింది. అలాగే స్కూల్ సిబ్బంది సునీత సంపత్ ను ఘనంగా సన్మానించారు. పాల్గొన్న

# కవితకు బెయిల్ మంజూరు కావడం పై హర్షం

## జాగృతి కన్వీనర్ దత్తాత్రేయ రావు



**తాండూరు అగస్టు 27(జనంసాక్షి)** ఎమ్మెల్సీకవితకు బెయిల్ మంజూరు కావడంతోజాగృతి కన్వీనర్ దత్తాత్రేయ రావు హర్షం వ్యక్తం చేశారు .మార్చ్ 15 నుంచి 153 రోజుల పాటుజైలులో ఉన్న రాష్ట్ర జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు మంగళవారం సుప్రీం కోర్టులో కేసులో బెయిల్ రావడం పై తాండూర్ జాగృతి కన్వీనర్ దత్తాత్రేయ రావు హర్షం వ్యక్తం చేశారు. దీంతో సంబరాలు జరుపుకున్నారు.

# శ్రీపాద స్కూల్‌లో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు




**కీసర, ఆగష్టు 26 (జనంసాక్షి)** కానజి గూడ లోని శ్రీపాద స్కూల్‌లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వ వాం చారు. శ్రీకృష్ణుడు, రుక్మిణి, సత్యభామ, గోపికల వేషాధనలతో విద్యార్థులు ప్రదర్శన నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమా లతో సందడి చేశారు. ఉట్టి కొట్టి ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కార్యక్ర ̍మంలో కరెస్పాండట్ రేఖ రంజిత్, డైరెక్టర్ ఊదిత్ రాజ్, వైస్ ప్రిన్సిపాల్ యువ రాజ్ నాగ్, ఉపా ధ్యాయులు షీతల్, అనూష, రజిత, వినీ త్ర, వరలక్ష్మి, అనిత, విజయ, లక్ష్మి ఉ పాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రభుత్వపాఠశాలలో విద్యార్థులకు బ్యాగులను పంపిణీ చేసిన సత్యం సుందరం స్వచ్ఛంద సంస్థ



**శంషాబాద్, ఆగష్టు 27 (జనం సాక్షి )** శంషాబాద్ మండల పరిధి లో వివిధ గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలలో చదువుకుంటున్న తొవి ్మదో తరగతి పదో తరగతి విద్యార్థిని విద్యార్థిలకుస్కూల్ బ్యాగ్స్, బుక్స్ ను సత్య సుందర్ హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ చైర్మన్ ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ చెక్కల చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చిలుక మర్రి మహేందర్ ముదిరాజ్ తో కలిసి విద్యార్థులకు మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్ పి హెచ్ ఎస్, ప్రధానోపాధ్యాయులు బాలరాజు, సురేష్ నాయక్, స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాముని చెరువును సందర్శించిన డిసిపి రాజేష్ కుమార్



**శంషాబాద్ ఆగష్టు 27 (జనంసాక్షి )** వినాయక చవితి సందర్భంగా మంగళవారం శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని మున్సి పల్ కమిషనర్ సుమన్ రావు వివిధ శాఖల అధికారుల తో కలిసి శంషాద్ జోన్ డిసిపి రాజేష్ కుమార్ కాముని చెరువును పరిశీలించారు. కార్యక్రమంలో మండల పరిషత్ అధికారి ఉషా కిరణ్ వివిధ శాఖల అధికారులు ఏ సి పి కే ఎస్ రావు, సిఐ బాలరాజు, నరేందర్ రెడ్డి, ట్రాఫిక్ సిఐ రాజు, మున్సిపల్ సిబ్బంది తదితరులు.